**గౌరవనీయ న్యాయమూర్తి డా.షమిమ్ అక్తర్**
**మరియు**
**గౌరవనీయ న్యాయమూర్తి ఇ.వి.వేణు గోపాల్**

**క్రిమినల్ అప్పీలు నెంబరు.244/2022**

**తీర్పు:-** (**తీర్పు** రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి షమిమ్ అక్తర్)

మహిళలపై అఘాయిత్యాలు -I- సహితమైన- 10వ అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి న్యాయస్థానం, హైదరాబాద్ లోని వివేకవంతులైన ప్రత్యేక సెషన్స్ జడ్జి భారత శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్) సెక్షన్ 376(2) (ఎఫ్) కింద శిక్షర్హమైన నేరానికి గాను అప్పీలుదారు – నిందితునికి కఠిన యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు (6) నెలలు అదనపు సాధారణ జైలు శిక్ష అనుభవించాలంటూ యస్.సి.నంబరు.30/2014లో 23-12-2021 తేదీన వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ శిక్షాస్మృతి (కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్) సెక్షన్ 374 (2) కింద అప్పీలుదారు- నిందితుడు ఈ క్రిమినల్ అప్పీలును దాఖలు చేశాడు.

**2.** అప్పీలు దారు- నిందితుని తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ

పి.ప్రభాకర్ రెడ్డి వాదనలను మరియు ప్రతివాది – రాష్ట్రం తరపున విద్యావంతుడైన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.సి.ప్రతాప్ రెడ్డి వాదనలను విన్నాము మరియు రికార్డు పరిశీలించాము.

**3.** బాధితురాలిని పరీక్షించి వైద్య నివేదిక, ఎగ్జిబిట్ పి.8 ను జారీ చేసిన వైద్యుడు అందులోని విషయాలను నిరూపించేందుకు కింది కోర్టులో పరిక్షించబడలేదు. దర్యాప్తు అధికారి పిడబ్ల్యు.11 సాక్ష్యంగా సమర్పించిన బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదిక, ఎగ్జిబిట్ పి.8ను బాధితురాలు–పి.డబ్ల్యు.2 లైంగిక వేధింపులకు గురైందని నిర్ధారణకు రావడానికి పరిగణనలోకి తీసుకుని కింది కోర్టు తప్పు చేసిందని అప్పీలు దారు/నిందితుని తరపున విద్యావంతుడైన న్యాయవాది ప్రధాన వాదన.

**4.** అప్పీలుదారు/నిందితుని తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలో బలమైన కారణాలను మేము గమనించాం. ఈ కేసులో దర్యాప్తు అధికారి–పి.డబ్ల్యు.11 బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదికను సమర్పించినట్టుగా రికార్డు స్పష్టపరుస్తోంది. వ్యవస్థాపిత న్యాయం దృష్ట్యా, ఏ పత్రాన్ని అయినా గుర్తు వేసినంత మాత్రాన నిరూపిత మయినట్టు కాదు. లేదా, కేవలం ఎగ్జిబిట్ గా గుర్తు వేయడం వల్ల పత్రం రుజువు పరచే విధానం నుండి విముక్తి కలిగించినట్టు కాదు,

ఇది చట్టానికి అనుగుణంగా ఇతర విధంగా చేయాల్సిన అవసరముంది. వైద్య న్యాయ శాస్త్రంలో పత్రానికి సంబంధించిన అసలు రచయిత స్థానంలో ఇతర వ్యక్తి ద్వారా రచనలు మరియు, నివేదికలు రుజువు పరచదల్చుకుంటే, ఆ వ్యక్తి, సమర్ధుడైన వ్యక్తి, అయ్యుండాలి. అంతే గాని, అటువంటి పత్రాన్ని కేవలం యాంత్రికంగా వట్టి వాడుకగా సాక్ష్యంలో ప్రవేశ పెట్టడానికి లేదు, కానీ సాక్ష్యంగా స్వీకరించాలనుకుంటే మాత్రం అది అర్ధవంతంగాను మరియు ప్రయోజనాత్మకం గాను ఉండాలి. గాయాలను సంబంధించిన ధృవీకరణ పత్రం/దెబ్బలకు సంబంధించిన ధృవీకరణ పత్రం/ పిఎంఈకి సంబంధించిన పత్రం వగైరాల విషయంలో, అటువంటి పత్రాలలోని విషయాలను ధృవీకరించ గల సాంకేతిక/నైపుణ్యం గల వ్యక్తుల సాక్ష్యం ద్వారా నిరూపించబడాలి.

మొదటగా ఆ పత్రాన్ని జారీ చేసిన వైద్యుడిని స్వయంగా పరీక్షించడం ద్వారా అది నిరూపితమవ్వాలి; మరియు ఆ వైద్యుడు లభ్యం కానీ పక్షంలో ప్రాసిక్యూషన్ కు అందుబాటులో ఉన్న మార్గం ఏమిటంటే, సంబంధిత పత్రాన్ని జారీ చేసిన వైద్యుడి చేతి వ్రాత మరియు సంతకం తెలిసిన అదే ఆసుపత్రికి చెందిన ఇతర వైద్యుడిని పరీక్షించడం. బాధితురాలి వైద్య నివేదిక ఎగ్జిబిట్ పి.8 ను జారీ చేసిన వైద్యుడి చేతివ్రాత, సంతకం తెలిసి ఉన్న ఇతర వైద్యుడిని పరీక్షించినపుడు, అతను ఆ వైద్య

నివేదికలోని విషయాల గురించి, వాటి ద్వారా నిర్ధారించిన అభిప్రాయం గురించి మాట్లాడే అవకాశాముంది. అటువంటి సందర్భంలో, అత్యాచారానికి సంబంధించి లేవనెత్తిన ప్రశ్నలకు జావాబులు రాబట్టడానికి సదరు వైద్యుడిని ఎదురు పరీక్ష (క్రాస్ –ఎగ్జామేనిషన్) చేయడానికి అప్పీలు దారు/నిందితుడికి అవకాశముంటుంది, మరియు న్యాయస్థానం నిర్ధారణకు రావడానికి అది సహాయకారి కాగలదు. బాధితురాలి వైద్య నివేదిక ఎగ్జిబిట్ పి.8ను జారీ చేసిన వైద్యుడు లేదా ఆ వైద్య నివేదికను జారీ చేసిన వైద్యుడి చేతివ్రాత మరియు సంతకం గుర్తించ గల సామర్ధ్యం గల మారేతర వైద్యుడిని పరీక్షించకపోవడం అప్పీలుదారు/నిందితుడి పట్ల ప్రతికూల అభిప్రాయానికి కారణమవుతుంది. సాక్ష్యం ఆవిధంగా లేనట్లయితే, బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదిక పి.8ను పరిగణలోకి తీసుకోవడం సురక్షితం కాదు.

**5.** ఇలాంటి అంశమే సోవమ్ కేసు మరియు ఇతరులు వర్సెస్ ది స్టేట్ ఆఫ్ బిహార్ (2006 క్రిమినల్ **ఎల్. జె. 2526) కేసులో గౌరవనీయ జార్ఖండ్ ఉన్నత న్యాయస్థానం ముందు** నిర్ధారణకు వచ్చింది. ఆ కేసులో మృతుని మరణానంతర శవ పరీక్ష (పోస్ట్ మార్టం) నివేదికను ఆసుపత్రిలోని కాంపౌండర్ ధృవీకరించాలని కోరారు. అటువంటి పద్ధతిని వ్యతిరేకిస్తూ గౌరవనీయ జార్ఖండ్ ఉన్నత

న్యాయస్థానం ఈ కింది విధంగా వ్యాఖ్యానించింది:–

"8.వైద్యుడిని పరీక్షించాల్సిన అవసరం ప్రాసిక్యూషన్ వారికి ఎందుకు కలగలేదో మాకు అర్థం కావడం లేదు. ఎన్ని విధాల చర్యలు తీసుకున్నప్పటికి మృతుని మరణాంతర శవ పరీక్ష నిర్వహించిన వైద్యుడి ఉపస్థితిని ప్రాసిక్యూషన్ వారు పొంద లేకపోయారన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదు, అయితే శవ పరీక్షనిర్వహించిన వైద్యుడి చేతి వ్రాత, సంతకం తెలిసిన అదే ఆసుపత్రికి చెందిన ఇతర వైద్యుడిని ప్రాసిక్యూషన్ వారు పరీక్షించడానికి ఆ అంశం ఏ మాత్రం అడ్డంకి కాబోదు. శవపరీక్ష నిర్వహించిన వైద్యుడి చేతి వ్రాత, సంతకం తెలిసిన అదే ఆసుపత్రికి చెందిన ఇతర వైద్యుడిని గనక పరీక్షించి ఉంటే, మృతిని మరణానంతర శవ పరీక్ష నిర్వహించిన విధానం మరియు మృతదేహం పైన ఉన్న గాయాలను వైద్యుడు చూసినట్లయితే బాధితుడికి అయిన గాయాలు ప్రాణాంతకమైనది కావని, అటువంటి గాయాల కారణంగా ఆ వ్యక్తి మరణించినా నిందితులు – అప్పీలు దారులుసదరు గాయాలకారణంగా మాత్రమే మరణం సంభవించినదానికి లేదంటూ ప్రతివాదం చేసే అవకాశం ఉండేది. వైద్యుడిని పరీక్షించకుండా ప్రాసిక్యూషన్ వారు నిందితులు — అప్పీలు దారులు వైద్యుడిని ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్) చేసే అవకాశం లేకుండా చేశారు.అందువల్ల దగురామ్ కేసు మానవ హత్య వల్ల మరణించినట్టుగా ఎటువంటి సాక్ష్యాధారాలు లేకపోవడంతో, అప్పీలు దారులు హత్యకు పాల్పడినట్లుగా మేము దోషులుగా భావించలేము.

6. ఇంకా, **మలయ్ కుమార్ గంగూలీ వర్సెస్ సుకుమార్ ముఖర్జీ మరియు ఇతరులు** (ఎ.ఐ.ఆర్.2010 యస్.సి.1162) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిస్తూ సాధారణంగా, పత్రం, అన్యధా స్వీకరించదగినది కానప్పుడు, దానిని అనుమతించే విషయంలో నిరాక్షేపణ లేనందున మాత్రాన

సాక్ష్యంగా స్వీకరించ లేము.

క్రిమినల్ కేసులో, భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ ప్రకారం, చట్టాల ఆధారంగా భారం బదలాయింపుకు సంబంధించి నిందితుల హక్కు పరిరక్షించబడుతుందని ఉద్ఘాటించారు. సదరు తీర్పులోని పేరాలు 48 మరియు 49 ఈ కింది విధంగా ఉన్నాయి:

> "48. సాధారణంగా వ్యాజ్యంలోని కక్షిదారు ఏదైనా పత్రాన్ని రికార్డులోకి స్వీకరించడం పైన అభ్యంతరం వ్యక్తం చేయని పక్షంలో మరియు దానిని ఎగ్జిబిట్ గా గుర్తు వేసినట్లయితే అతను నిరోధింపబడతాడు మరియు తదుపరి దశలో దాని అనుమతిని ప్రశ్నించకుండా ఆపివేయబడతాడన్నది వాస్తవం. ఏది ఏమైనప్పటికీ, రచయితను పరీక్షించనంత వరకు, అతను రాసిన పత్రాన్ని స్వీకరించించడమన్నది ఆమోద యోగ్యం కాదు. అతన్ని పరీక్షించి, న్యాయస్థానంలో ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్ ) చేస్తే తప్ప.
>
> పత్రం అన్యథా స్వీకరించదగినది కానప్పుడు, దానిని అనుమతించే విషయంలో నిరాక్షేపణ లేనందున మాత్రాన సాక్ష్యంగా స్వీకరించలేము. క్రిమినల్ కేసులో, భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ ప్రకారం, చట్టాలు మరియు/లేదా ఉన్నతమయిన న్యాయస్థానాల తీర్పుల ఆధారంగా నిందితుల హక్కులు పరీక్షింపబడతాయి. అందువల్ల, ఈ విషయంలో నిర్దేశించిన విధానాన్ని ఖచ్చితంగా అమలు పరచాలి. మా అభిప్రాయంలో, ఎగ్జిబిట్లు 4, 5 మరియు 6 క్రిమినలు విచారణలో సాక్ష్యాలుగా అనుమతించదగినవి కాజాలవు."

పైన సూచించినట్లుగా, శిక్షాస్మృతి సెక్షన్ 294 కొన్ని పత్రాలకు లాంఛన ప్రాయమైన రుజువులు సమకూర్చనప్పటికీ, అది వైద్యుని ప్రత్యక్ష సాక్ష్యం స్థానాన్ని

పొందదు. అది సాక్ష్యంలో అవసరమైన పత్రం గానే నిర్దేశించబడుతుంది మరియు దెబ్బలకు సబంధించిన ధృవీకరణ పత్రం/వైద్య నివేదిక/మరణానంతర పరీక్ష నివేదిక సాక్ష్యంలో పొందుపరచబడవు, వైద్యుడు పరీక్షింపబడితే తప్ప లేదా ఇతర విధంగా, పైన తెలిపినట్లుగా. శిక్షాస్మృతి సెక్షన్ 294 పత్రం యొక్క వాస్తవికతను సూచిస్తుంది.

**7.** పైన ఉదహరించిన శాసనిక ఉపసర్గను పరిశీలించిన తర్వాత, మా పరిశీలనాభిప్రాయంలో సమర్ధ వైద్యుడిని పరిక్షించకపోవడం, వైద్య నివేదికను రాసిన వైద్యుడు హాజరు కానప్పుడు, భారత సాక్ష్యాధార చట్టం సెక్షన్ 32 ప్రకారం సాక్ష్యంగా స్వీకరించదగినదే అయినా అది పరిశీలనాత్మక విలువను కోల్పోవడమే కాక యధార్ధంగా సదరు వైద్య నివేదికలోని సంక్లిష్టతలు చెప్పగలిగే వైద్యుడిని ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్) చేసే నిందితుని విలువైన హక్కును హరించడమే అవుతుంది. తదనుసారంగా, వైద్య నివేదిక/గాయం నివేదిక/మరణానంతర పరీక్ష నివేదికను దానిని రాయని వ్యక్తి తరపున గనక సాక్ష్యం చట్టం సెక్షన్ 32 ప్రకారం సమర్పించినట్లయితే, అటువంటి సాక్ష్యం, స్వీకరించదగినదే అయినా, పైన పేర్కొన్న ప్రకారం సదరు నివేదిక యోగ్యత గురించి వెలువడే ప్రశ్నల పరంపరకు సమాధానం చెప్పగలిగే వైద్య శాస్త్రంలో

సామర్థ్యం కలిగిన ఇతర వైద్యులెవరైనా ఆ నివేదికలోని అంశాలను నిరూపించేతంట వరకు మరియు ఆ నివేదికలోని వివరాలకు సంబంధించి ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్ ) కు ప్రతివాదం లేకుండా చేసినందుకు దానికి రుజువు పరచే విలువ ఏమీ ఉండదని మేము భావిస్తున్నాము.

**8.** ప్రస్తుత కేసు వాస్తవాలను వెనక్కి తిరిగి చూసినట్లయితే, బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదిక ఎగ్జిబిట్ పి.8 జారీ చేసిన వైద్యుడిని ప్రాసిక్యూషన్ వారు న్యాయస్థానంలో పరీక్ష చేయకపోవడానికి కారణమేంటో వారికే తెలియాలి. అటువంటి పరిస్థితిలో, పైన చెప్పినట్లుగా, ప్రాసిక్యూషన్ వారు బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదిక – ఎగ్జిబిట్ పి.8కు నిరూపించి ఉండాల్సింది.

ప్రాసిక్యూషన్ వారు అటువంటి అవసరమైన అభ్యాసం చేయలేదు. బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదిక ఓ యాంత్రికమైన పద్ధతిలో ఎగ్జిబిట్. పి.8గా సాక్ష్యంలో విచారణాధికారి అయిన పోలీసు అధికారి ద్వారా గుర్తు వేయబడింది. ఎగ్జిబిట్ పి.8లోని వివరాల గురించి వెల్లడించే సమర్థత గాని, ఎగ్జిబిట్. పి.8 జారీ చేసిన వైద్యుని చేతివ్రాత పరిచయం గాని ఆవిచారణాధికారికి లేవు.

**9.** ఇంకా, బాధితురాలి పై లైంగిక దాడి జరిగిందన్న నిర్ణయానికి రావడానికి

కింది కోర్టు బాధితురాలికి సంబంధించిన వైద్య వేదిక ఎగ్జిబిట్.పి.8 పైన ఎక్కువ ఆధార పడింది. సవాలు చేయబడ్డ తీర్పులోని 43వ పేరా ఈ కింది విధంగా ఉంది:

> " అంగీకార సూచకంగా సంఘటన జరిగిన సమయంలో బాధితురాలిని మైనరు బాలికగా పేర్కొన్నారని, బాధితురాలికి సంబంధించిన 13-02-2012 తేదీ వైద్య పత్రం, ఎగ్జిబిట్ పి.8 సంఘటన అనంతరం బాధితురాలిని నిలోఫర్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళినప్పటి దయనీయ స్థితిని ప్రతిబింబిస్తోందని మరియు ఎగ్జిబిట్ పి.8 లోని 4వ పేజీలో వైద్యాధికారి అభిప్రాయాలు బాధితురాలు లైంగిక దాడికి గురైనట్టుగా వెల్లడిస్తున్నాయి."

ఈ పరిస్థితులలో, లోపం ప్రాసిక్యూషన్ వారి పైనే కాకుండా, పైన పేర్కొన్నట్టుగా ఈ విషయానికి మూలమైన ప్రాథమిక చట్టపరమైన సూత్రాన్ని గమనించడంలో విఫలమైన మరియు బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదిక, ఎగ్జిబిట్ పి.8ను పరిగణనలోకి తీసుకుని నిర్ధారణకు రావడంలో తప్పిదానికి పాల్పడిన దిగువ కోర్టు పైన కూడా ఉంది. అంతే కాదు, న్యాయం చేయడం న్యాయ వ్యవస్థ యొక్క సత్యనిష్టా కర్తవ్యం మరియు కోర్టు నిర్వహణలోని ప్రతి అంశం ఇంకా తుది నిర్ణయంతో సహ యుక్తియుక్తం, సముచితం మరియు సహేతుకం.

ఈ పరిస్థితులలో మా పరిశీలనాభిప్రాయంలో కొన్ని ఆదేశాలతో తిరిగి వెనుకకు అనగా దిగువ కోర్టుకు పంపడానికి ఇది తగిన కేసు.

**10.** ఈ పరిస్థితులలో, కేసు పూర్వాపరాల పైన ఎటువంటి అభిప్రాయం వ్యక్త

పరచకుండా, మహిళలపై అఘాయిత్యాలు–I– సహితమైన –10వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి న్యాయస్థానం, హైదరాబాదులోని వివేకవంతులైన ప్రత్యేక సెషన్స్ జడ్జి భారత శిక్షాస్మృతి సెక్షన్ 376 (2) (ఎఫ్) కింద శిక్షర్హమైన నేరానికి గాను అప్పీలుదారు – నిందితుని దోషిగా తేల్చి శిక్ష ప్రదానం చేస్తూ 23-12-2021 తేదీన యస్.సి.నంబరు.30/2014లో వెలువరించిన సవాలు చేయబడిన తీర్పును రద్దు పరచడమైనది. ఫలితంగా, బాధితురాలికి సంబంధించిన వైద్య నివేదికను సంబంధిత వైద్యుని ద్వారా గాని లేదా పైన పేర్కొన్న విధంగా ఇతరత్రా గాని నిరూపించే నిమిత్తం యస్.సి.నంబరు.30/2014 పునరుద్ధరించబడింది. సదరు వైద్య నిపుణుడిని ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్) చేయడానికి అప్పీలుదారు/ నిందితునికి అధికారముందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇకపై ఏదైనా ఇతర కేసులో అవసరం లేనట్లయితే, అప్పీలుదారు/నిందితుడిని తక్షణమే విడుదల చేయాల్సిందిగా ఆదేశించడమైనది. ప్రస్తుత సెషన్స్ కేసులో తనకు మంజూరైన జామీను ఉత్తర్వుల పైన అప్పీలు దారు/నిందితుడు కొనసాగవచ్చు. పైన సూచించిన ప్రకారం వైద్యుని సాక్ష్యం నమోదు చేసిన తర్వాత, దిగువ కోర్టు ఇరు పక్షాలను విచారించి, అప్పీలుదారు/నిందితుని పైన మోపిన అభియోగాలను,

చట్టానికి అనుగుణంగా, ఈ తీర్పు ప్రతిని అందుకున్న అరవై (60) రోజులలోగా నిర్ధారించాలి.

ప్రస్తుత సెషన్స్ కేసు విచారణకు వచ్చినప్పుడు అప్పీలుదారు– నిందితుడు దిగువ కోర్టు ముందు హాజరవ్వాలి.

**11.** ఈ క్రిమినల్ అప్పీలు పైన ఉదహరించిన ఆదేశాల ప్రకారం తీర్పు చేయడమైనది.

వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది.

**డా. షమీమ్ అక్తర్, న్యాయమూర్తి**

**ఇ.వి.వేణు గోపాల్, న్యాయమూర్తి**

**ఆగస్టు 22, 2022**